ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 11.06.2024 సమయం: 18:10 గంటలు

ముఖ్యాంశాలు

1. బీఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై-విచారణ చేస్తున్న రిటైర్డ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్- మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు నోటీసులు అందజేసింది.

2. ఆంధ్రప్రదేశ్ లో ఏన్డీయే కూటమి- శాసనసభ పక్ష నాయకుడిగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని ఎన్నుకుంది. గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్- చంద్రబాబు నాయుడిని ప్రభుత్వం ఏర్పాటు చేయాడానికి ఆహ్వానించారు.

3. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత విద్యాసంస్థలు- ఏడాదికి రెండుసార్లు విద్యార్థులను చేర్చుకునేందుకు, యూజీసీ ఒక విధాన నిర్ణయం తీసుకుంది.

4. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ( SCCL) కారుణ్య ఉద్యోగాల నియామకాల్లో గరిష్ట వయోపరిమితిని 35 నుంచి 40 సంవత్సరాలకు పెంచింది.

**PPA:** బీఆర్ఎస్ హయాంలో చత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై- రిటైర్డ్ జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి విచారణ కమిషన్ - మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు నోటీసులు అందజేసింది. విద్యుత్ కొనుగోలుపై ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో కలిసి అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నమోదు చేసిన పీపీఏల అక్రమాలపై కమిషన్ విచారణ జరుపుతోంది. విచారణలో ఉన్న సమస్యలపై నిర్ణయాలు తీసుకున్న 25 మంది అధికారులు , అనధికారులను తమ కమిషన్ గుర్తించిందని నరసింహారెడ్డి విలేకరులతో చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం-పీపీఏలను అధ్యయనం చేయడానికి , దామరచర్ల -కొత్తగూడెంలో థర్మల్ విద్యుత్

ప్రాజెక్టుల నిర్మాణాన్ని పరిశీలించడానికి- ఈ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. పీపీఏలపై వివరణ ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు - కమిషన్ - నోటీసులు పంపింది. **(SHANKAR)**

**NAIDU:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేయూత అవసరమని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి అభ్యర్థి - చంద్రబాబు నాయుడు అన్నారు. ఈరోజు విజయవాడలో టీడీపీ, జనసేన, బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన తర్వాత మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు.. ఆంధ్రప్రదేశ్‌లో తమ కూటమి- ఎన్నికల్లో సాధించిన అపూర్వ విజయంతో, తమ బాధ్యత మరింత పెరిగిందంటూ, రాష్ట్రాభివృద్ధికి అందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఎన్ని అప్పులు చేసిందో, కొత్త ప్రభుత్వం అధ్యయనం చేసి, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను అంచనా వేస్తుందని.. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఆగిపోయి, అన్ని రంగాలు కుదేలయ్యాయని విమర్శించారు. రాష్ట్రానికి - అమరావతి రాజధానిగా ఉంటుంద నీ.. విశాఖపట్టణాన్ని, రాష్ట్ర ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు నాయుడు చెప్పారు. **(DESK)**

**ADD NAIDU :** ఇదిలా వుండగా, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ - ఎస్. అబ్దుల్ నజీర్ ఈరోజు - నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అధినేత - నారా చంద్రబాబు నాయు డిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు ఆయనను కలిసి , ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ప్రతిపాదించిన తర్వాత గవర్నర్- ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించారు. **(DESK)**

**UGC:** వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఉన్నత విద్యాసంస్థలు - ఏడాదికి రెండుసార్లు విద్యార్థులను చేర్చుకునేందుకు, యూజీసీ ఒక విధాన నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం, UGC ఒక విద్యా సంవత్సరంలో ఒకసారే అడ్మిషన్లను అనుమతి స్తోంది. బోర్డు ఫలితాల ప్రకటనలో

జాప్యం, ఆరోగ్య సమస్యలు లేదా వ్యక్తిగత కారణాల వల్ల- అడ్మిషన్‌కు దూరమైన చాలా మంది విద్యార్థులకు, ఈ కొత్త నిర్ణయం వల్ల ప్రయోజనం చేకూరుతుందని- యూజీసీ చైర్మన్ ప్రొఫెసర్ మామిడాల జగదీష్ కుమార్ తెలిపారు. ఎందుకంటే వారు మొదటి విడతలో అడ్మిషన్‌ను కోల్పోతే.. మరొక పూర్తి సంవత్సరం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, రెండవ విడతలో అడ్మిషన్ పొందవచ్చని ఆయన తెలిపారు. **(NSD)**

**SC-NEET:** NEET UG 2024 పరీక్ష తర్వాత మెడికల్ ప్రోగ్రామ్స్ కి- అడ్మిషన్ కౌన్సెలింగ్ ప్రక్రియపై- స్టే విధించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ ఏడాది మే 5న జరిగిన నీట్ యూజీ పరీక్షను రద్దు చేయడంపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఎ) నుంచి, ఇతరుల నుంచి- కోర్టు ప్రతిస్పందనలు కోరింది. పెండింగ్‌లో ఉన్న మరొక పిటిషన్‌తో పాటు ఈ అంశంపై జూలై 8న విచారణ చేపడుతామని తెలిపింది. పరీక్షలో జరిగిన అవకతవకలు, మోసాలపై త్వరితగతిన, క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని- అభ్యర్థులు పిటిషన్ దాఖలు చేశారు. (NSD)

**AMITH SHA :** అమిత్ షా ఈరోజు - కేంద్ర హోంమంత్రిగానూ, సహకార శాఖ మంత్రిగానూ బాధ్యతలు చేపట్టారు. **(DESK)**

**TS-SEMI RESIDENTIAL:** తెలంగాణలో సెమీ రెసిడెన్షియల్ స్కూళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామని నాగర్ కర్నూల్ ఎంపీ -మల్లు రవి అన్నారు. గాంధీభవన్ లో ఈ రోజు విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం- టీచర్లు లేరని, పాఠశాలలను మూసేసిందని.. ఇప్పుడు మూసివేసిన పాఠశాలలను మళ్లీ తెరుస్తామని ముఖ్యమంత్రి చెప్పారని మల్లు రవి తెలిపారు. సెమీ రెసిడెన్షియల్ స్కూళ్ల ద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం అన్ని సౌకర్యాలను కల్పించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచుతామన్నారు. రాష్ట్ర ప్రభుతం 2 వేల

కోట్ల రూ పాయలతో పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తునట్లు కూడా ఆయన చెప్పారు.**(HYD-PTC)**

**FOOD SAFETY:** కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసే వారిపై న- కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి- దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఈరోజు సచివాలయంలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఏర్పాటు చేసిన సమావేశంలో.... రాష్ట్రంలోని హోటళ్లు, నేషనల్ రెస్టారెంట్లు, ఆయిల్ వ్యాపారులు, బార్ అండ్ రెస్టారెంట్లు, పాల ఉత్పత్తులు, ఆహార రంగానికి చెందిన వివిధ సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందేలా చూడాలని ఆయన ఆయా సంఘాలను కోరారు. హైదరాబాద్‌ను మెడికల్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తున్నామని, భారతదేశ ఆహార రాజధానిగా హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్‌ను పెంచే ప్రయత్నాలు చేయాలని ఆయన చెప్పారు. హోటల్ యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. **(MSL)**

**SINGARENI:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్( SCCL) కారుణ్య ఉద్యోగాల నియామకాల్లో గరిష్ట వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంచింది. ఈ మార్పు 2018, మార్చి 9 నుంచి అమలులోకి వస్తుంది. ఈ కొత్త నిర్ణయం వల్ల దాదాపు 300 మంది అర్హులైనవారు ప్రయోజనం పొందుతారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు వయోపరిమితి పెం చామని సింగరేణి కాలరీస్ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్- బలరాం ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. **(PN)**

**WEATHER:** నైరుతి రుతుపవనాలు తెలంగాణలోని కొన్ని ప్రాంతాలకు పురోగమించాయని, రానున్న 48 గంటల్లో ఇవి రాష్ట్రంలో మరికొన్ని ప్రాంతాల్లోకి మరింత ముందుకు సాగడానికి

పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని వాతావరణ కేంద్రం   తెలిపింది. దీని ప్రభావంతో , రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో  అక్కడకక్కడ భారీ  వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరో మూడు రోజుల్లో ఉరుములు,  మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది.  గత    24 గంటల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయని వాతావరణ శాఖ పేర్కొంది. **(PN)**

**PROTEST:** హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను రాష్ట్రప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ,   రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ ఉపాధ్యాయ          ఉద్యోగ అభ్యర్థులు ఈరోజు హైదరాబాద్-జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసం ఎదుట మోకాళ్లపై బైఠాయించి ప్రత్యేక నిరసన చేపట్టారు.  తమ డిమాండ్       సాధన  కోసం ఆందోళనకారులు  -ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న వాహనాన్ని ముఖ్యమంత్రి నివాసం వద్ద అడ్డుకున్నారు. ముఖ్యమంత్రితో సమన్వయం చేసుకొని సమావేశం ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్సీ - ఆందోళనకారులకు  నచ్చజెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ ఆశావహులు  - తమ సమస్య లు ముఖ్యమంత్రికి  వివరించి , వాటిని  పరిష్కరి స్తారనే ఆశతో   రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకున్నారు.  అయినప్పటికీ , వారు  ముఖ్యమంత్రిని  కలుసుకోలేకపోయారు. **(PN)**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS EVENING BULLETIN DATED 11th JUNE, 2024**

**NAIDU:** Telugu Desam Party Chief and Chief Ministerial candidate  Chandra Babu Naidu underlined the need for the help of the Central Government for the development of Andhra Pradesh. Addressing the Legislatures of TDP, JSP and BJP, after being elected as leader of the Legislature party in Vijayawada today,  Naidu said that the unprecedented election victory of the alliance in Andhra Pradesh  has increased their responsibility and called upon all to work for the development of the State. Naidu said that the new government will study how much debts were borrowed by the erstwhile government and assess the financial status of the State. The construction of irrigation projects came to a halt and all sectors were ruined during former Chief Minister Jagan Mohan Reddy’s regime, he criticized.  Naidu said  “Amaravati will remain the Capital city of the State while Visakhapatnam will be developed as the financial capital of the State. People